సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 1 | ఆగష్టు | 2024 | పేజీలు : 10




## నిజాయితీతో ప్రజలకు సేవలు అందించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2 లో





# అందరి చూపు హస్తిన వైపు!

### ఎవరిని ఏ పదవి వరించేనో
### నామినేటెడ్ పోస్టుల కోసం
### పలువురు ప్రయత్నాలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 31, అందరి చూపు ఢిల్లీపై కేంద్రీకృతమైంది. ప్రధాన పార్టీ లైన కాంగ్రెస్, బిజేపిల రాష్ట్ర అధ్యక్షుల ఎంపిక కోసం కసరత్తు నడస్తుండడంతో ఆయా పార్టీ ల అధ్యక్షులు ఎవరవుతారన్న అంశంపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సర్వత్రా అసక్తి నెలకొంది. అలాగే కాంగ్రెస్ అధిష్టానం మంత్రి పదవులతో పాటు నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తుందన్న ప్రచారం జరుగుతోంది. దీంతో ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా కు చెందిన ఎంపి బలరాంనాయక్ పిసిసి అధ్య క్ష పదవి రేసులో పేరు ప్రముఖంగా మిగతా 2లో..

## వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పేరుతో ఫేక్ మెసేజ్‌లు

మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మొద్దు

రెస్పాండ్ కావద్దు...

వెంటనే మెసేజ్ బ్లాక్ చేయండి

కలెక్టర్ డాక్టర్ సత్య శారద

2 లో



2 లో

### అమ్మకానికి సింగరేణి
## ఓసి త్రీ మట్టి

టిప్పర్ లోడు రూ.3 వేలు, ట్రాక్టర్ కు రూ. వెయ్యి

కాంట్రాక్టర్ చేతివాటం

### వంద పడకల ఆసుపత్రి పనులు
## త్వరగా పూర్తి చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

5లో..



## అమ్మకానికి సింగరేణి ఓసి త్రీ మట్టి

గణపురం జులై 31 మేజర్ న్యూస్ సూర్య: ఒక కాంట్రాక్టర్ తన చేతివాటాన్ని చూపిస్తున్నాడు.సింగరేణి ఓసి త్రీ మట్టిని టిప్పర్ లోడుకు 3 వేలు ట్రాక్టర్ లోడ్ కు రూ. వెయ్యి చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు గణపురం మండలం నగరంపల్లి కొండపల్లి మధ్యలో సింగరేణి ఓసి త్రీ మట్టి గుట్టలు గుట్టలుగా ఉంది ఆ మట్టిని బయటికి విక్రయించే వీలు లేదు కానీ ఓ గుత్తేదారు ఆ మట్టిలో కొంత మరమ్మత్తు చేసేందుకు కాంట్రాక్టు తీసుకున్నాడు ఆ పనులు చేసుకుంటూ ఓ జెసిబి ద్వారా సింగరేణి మట్టిని అమ్ముకుంటున్నాడు సీతారాంపురం అప్పయ్యపల్లి నగరంపల్లి కొండాపురం గుర్రంపేట తదితర గ్రామాలకు భారీ ఎత్తున మట్టిని అమ్ముతున్నాడు సింగరేణి మట్టి కి భలే గిరాకీ ఉండడంతో ప్రజలు ఎంత రేటైనా పర్వాలేదు అనే విధంగా మట్టి నీ కొనుగోలు చేస్తున్నారు సింగరేణి లోపల నుండి వచ్చే మట్టి మొరం కంటే దృఢంగా ఉంటుండడంతో ఈ మట్టిపై ప్రజలు మక్కువ చూపిస్తున్నారు ఇది ఆసరా చేసుకున్న ఆ గుత్తేదారు ఇష్టం ఉన్న రేటుకు మట్టిని అమ్ముతున్నాడు భూముల కోల్పోయిన భూ నిర్వాసితులకు కాకుండా వేరే వాళ్లకు మట్టిని అమ్ముకుంటున్నట్లు భూ నిర్వాసితులు తెలిపారు ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి మట్టి దందాను నిలిపివేయాలని సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి అధికారులు స్పందించకపోతే భూ నిర్వాసితులే అక్రమంగా తరలించే మట్టి వాహనాలను అడ్డుకుంటామని హెచ్చరించారు.

## వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పేరుతో ఫేక్ మెసేజ్‌లు

వరంగల్ టౌన్, జూలై 31, మేజర్ న్యూస్: వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్బుక్లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకొని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు.కలెక్టర్ సత్య శారద మీటింగ్ లో ఉన్నానని, అర్జెంట్ గా డబ్బులు కావాలంటూ+94784977145 శ్రీలంక నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సైబర్ నేరగాడు డబ్బులు ఫోన్పే చేసి, స్క్రీన్ షాట్ షేర్ చేయాలని కోరాడు. పలువురికి మేసేజ్లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ సత్య శారద తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనదని దయ చేసి జవాబు ఇవ్వకండి. మరియు వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రతి ఒక్కరినీ కోరారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

## చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ట్యాంక్ బహుకరణ

### ఎన్ఆర్ ఐ - తాళ్ళపెల్లి శ్రావ్య రాజు



పరకాల రూరల్ జూలై 31 మేజర్ న్యూస్: నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం ఆర్వో వాటర్ ను నిల్వ చేయడం కోసం లండన్ లో ఉంటున్న వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రాజు శ్రావ్య దంపతులు వారి అక్కగారైన కీర్తిశేషులు తాళ్ల పెల్లి హైమా జ్ఞాపకార్థం సుమారు పదివేల విలువ గల 200 లీటర్ల సామర్థ్యం గల స్టెయిన్లెస్ స్టీల్ వాటర్ ట్యాంక్ ను చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు బుధవారం పి ఆర్ టి యు హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు దాతలు ముందుకు రావాలని అన్నారు. లండన్ లో ఉంటు ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ట్యాంక్ అందజేసిన తాళ్లపల్లి రాజు శ్రావ్య దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ఎన్నారైలు ప్రభుత్వ పాఠశాలకు మరియు విద్యార్థులకు వారికి తోచిన విధంగా సహాయం చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాలప్రధా నోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు గొట్టే ముక్కుల శ్రీనివాస్ రెడ్డి, మండల శాఖ ప్రధాన కార్యదర్శి కటుకొజ్వాల సతీష్, పరకాల మాజీ మండల శాఖ అధ్యక్షులు మోడెం రాజేందర్ బాబు, అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మి ,నందిపాటి సంధ్య, విద్యా వాలంటీర్లు బాబురావు పరిషవెని జ్యోతి ఐఆర్పి రమేష్ పాల్గొన్నారు.

# అందరి చూపు హస్తిన వైపు!

మొదటి పేజీ తరువాయి..

వినిపిస్తుండగా బిజేపి రాష్ట్ర అధ్యక్షునిగా ఈటల పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది. ముఖ్యంగా పిసిసి అధ్యక్ష పదవి రేసులో మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్ పేరు ప్రముఖంగా వినిపి స్తుంది. అయితే పిసిసి పోస్ట్ కోసం వివిధ సామాజిక వర్గాల కు చెందిన కీలక నేతలు జోరుగా లాబీంయింగ్ కూడా చేశారనని కొద్ది రోజులు ఢిల్లీ లోనే మకాం చేశారనే ప్రచారం జరుగుతుంది. పిసిసి చీఫ్ ఎంపిక కోసం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. హైకమాండ్ పెద్దలతో మాట్లాడారు. మంత్రులు, కీలక నేతల సూచనలను కూడా అధిష్టానం పరిగణలోకి తీసుకున్నట్లు తెలిసింది. ఎస్టి సామాజిక వర్గానికి చెందిన నేత కు పదవి ఇచ్చేందుకు సుముఖంగా ఉందనే వార్తలు వెలువడుతున్నాయి. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బలరాంనాయక్ అభ్యర్థిత్వంపై సీఎం రేవంత్ తో పాటు కీలక నేతలు సానుకూలంగా ఉన్నారని సమాచారం. అందరి అభిప్రాయం తీసు కున్న తరువాత బలరాంనాయక్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారనే ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫారిన్ టూర్ ముగించుకొని వచ్చిన తరువాత పిసిసి చీఫ్ ను ప్రకటిస్తారని సమాచారం. అదేవిధంగా వర్కింగ్ ప్రెసిడెంట్, కార్యనిర్వహక అధ్యక్ష పదవి పై స్పష్టత వచ్చినట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. ఇక కాంగ్రెస్ పార్టికి చెందిన నాయకులు నామినేటెడ్ పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన నేతలు రాష్ట్ర స్థాయి పదవులను ఆశిస్తున్నారు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవుల పై ఆశలు పెట్టుకున్నారు. ముఖ్య నేతల వద్ద కు వెళ్లి తమకు అవకాశం ఇప్పించాలని కోరుతున్నారు. అదేవిధంగా బిజేపి రాష్ట్ర అధ్యక్ష పదవిని ఎంపి ఈటల రాజేందర్ ఆశిస్తున్నారు. ప్రధాన మంత్రి , హోంమంత్రి తో మంచి సంబంధాలు ఉండడంతో ఆయనకే పదవి ఖాయమని ఆయన వర్గీలు పేర్కొంటున్నారు.

రాష్ట్ర బిజేపి అధ్యక్షుడిగా పని చేయడానికి ఈటల కూడా అసక్తి చూపుతున్నా రనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో తమ నాయకుడికి రాష్ట్ర అధ్య క్ష పదవి వస్తుందనే ధీమాతో ఆయన అనుచరులున్నారు.

# వ్యాపారంలో మహిళలే ముందు ఉండాలి

### ఎంటర్ ప్రైజెస్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

పరకాల రూరల్ జూలై 31 మేజర్ న్యూస్: పరకాల మండలం మలకపేట గ్రామంలో మహిళా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి స్కీం ద్వారా రుణాలు పొంది మహిళా సంఘాల సభ్యులు ఎంటర్ ప్రైజెస్.ఏర్పాటు చేసుకొని కుట్టు మిషన్.కేంద్రం.క్లాస్ స్టోర్ .పిండి గిర్ని.పాల వ్యాపారం.లాంటి మొదలగు వ్యాపారాలు పెట్టుకోవడం జరిగింది. బుధవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎంటర్ ప్రైజెస్ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మహిళా సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు తీసుకున్న ప్రతి ఒక్క మహిళా సంఘ సభ్యులు వ్యాపారాలు చేసుకుంటూ లాభాలు పొంది డబ్బులు సంపాదించుకోవాలని వారి కుటుంబాలను వారే





పోషించుకొనేలా ఎదగాలని బర్ల ఫామ్ ఏర్పాటు చేసుకొని పాల కేంద్రాలు ఏర్పాటు చేసుకొని లాభాలు పొందాలని తగు సూచనలు ఇచ్చారు. మలకపేట గ్రామంలో ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు చేసుకున్న మహిళా సంఘం సభ్యులను కలెక్టర్ ప్రావీణ్య అభినందించారు. లాభాలు వస్తూ ఉంటే మునుముందు ఇతర వ్యాపారాలను పెంచుకుంటూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ నాగ పద్మజ .పరకాల ఆర్డిఓ నారాయణ.ఏసీపీ కిషోర్ కుమార్.ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు .తహసిల్దార్ ఏవి భాస్కర్.డీపీఎంలు ప్రకాష్.శ్రీకాంత్.ఏపిఎం క్రాంతి.ఎంపీఓ భాస్కర్.ఏపీవో ఇందిర.సిసి జ్యోతి.వివో ఏలు కవిత.సుమలత.వివో అధ్యక్షులు మమత. లక్ష్మి.మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నిజాయితీతో ప్రజలకు సేవలు అందించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 31, మేజర్ న్యూస్: పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు నిజాయితీ తో సేవలు అందించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పోలీస్ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ తనిఖీ ల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఇన్స్పెక్టర్ శివకుమార్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో తీవ్రమైన నేరాల సి. డి ఫైల్స్, స్థిరాస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితి గతులపై పోలీస్ కమిషనర్ రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మా ట్లాడుతూ దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, అరెస్ట్ చేసిన ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్థుల సమాచారాన్ని సంబంధిత రాష్ట్రాలకు అందజేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల




సమాచారాన్ని సేకరించాలన్నారు. కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తిస్తూ, వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు.

తనిఖీలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్ శివకుమార్ తోపాటు ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చాలి





### యువత మత్తుకు దూరంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 31, మేజర్ న్యూస్: మాదగ ద్రవ్య రహిత జిల్లాగా మార్చాలని, యువత మత్తుకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాదక ద్రవ్యాల నియంత్రణ సమన్వయ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల ఈ సమావేశం తప్పని సరిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో ప్రతి శుక్రవారం విద్యార్థుల బ్యాగులను, వసతి గృహాల్లోని విద్యార్థుల ట్రంకు పెట్టెలను వార్డెన్లు తనిఖీ చేయాలని, పాఠశాలలు, కళాశాలల వద్ద టోల్ ఫ్రీ నెంబర్ బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాలను ఎవరైనా వినియోగించినట్లయితే వారి సమాచారాన్ని అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని, అదే విధంగా వారికి తగిన పారితోషికం అందిస్తామని తెలిపారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ లలో పనిచేసే సిబ్బంది ఆ పరిసరాల్లో ఉండే షాపు యజమానులు, వర్కర్లతో సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని సూచించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్లలో టోల్ ఫ్రీ నెంబర్ తో పాటు మాదక ద్రవ్య రహిత ఏరియా స్టికర్ లను ఏర్పాటు చేయాలన్నారు. 200 మీటర్ల వరకు ఎటువంటి గుట్కా, పాన్ షాపులు ఉండకూడదని, నిషేధిత పొగాకు ఉత్పత్తుల క్రయ విక్రయాలు చేయ కూడదన్నారు. బార్లు, రెస్టారెంట్ ల సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. మాదక ద్రవ్య రహిత టోల్ ఫ్రీ నెంబర్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆశాలతో ఆగస్టు 10న యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ ను నిర్వహించాలని, డ్రగ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉండాలని సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. మైనర్ లు ఎవరైనా ఈ మాదక ద్రవ్యాలను వినియోగిస్తే అలాంటి వారిపై చట్టపరమైన కేసు నమోదు చేసి, ఏడేళ్ళ కఠిన కారాగార శిక్ష విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ఎంపిడిఓ, ఎంపీఓ, తహసిల్దార్, పీహెచ్సీ వైద్యులు, సీఐ, ఎస్ఐ, ఎక్సైజ్ సీఐ, ఎస్ఐ, హాస్టల్ వార్డెన్, మండల నోడల్ అధికారి, పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ లతో మండల స్థాయి నార్కోటిక్ కమిటీని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నెల 10వ తేదిన యాంటీ డ్రగ్ ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో డీఈఓ రాము, డీఏఓ వినోద్ కుమార్, డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, ఎక్సైజ్ సీఐ ప్రభావతి, డీఐఈఓ శ్రీనివాస్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, సీటీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో వసతులు కరువు

### -సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### -ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు

కురవి జూలై 31, మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలం నేరడ ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువయ్యాయని ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కో కన్వీనర్ గంధసిరి జ్యోతి బసు అన్నారు.బుధవారం ఎస్ ఎఫ్ ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో నేరడ గ్రామంలో ఉన్నటువంటి జజెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ని సందర్శించారు .ఈ సందర్భంగా జ్యోతిబసు మాట్లాడుతూ నేరడ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో టాయిలెట్స్ సరిగా లేకపోవడం వలన క్యూ పద్ధతిలో వెళ్ళలేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.100 మంది విద్యార్థినులకు కేవలం నాలుగు టాయిలెట్స్ మాత్రమే ఉండడం ప్రభుత్వ పాఠశాలల దుర్భర స్థితి ఏ స్థాయిలో ఉందో గమనించవచ్చని ఆయన అన్నారు.ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి నేరడ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లోనే కాకుండా ,సమస్య ఉన్న ప్రతి పాఠశాలలో అదనపు టాయిలెట్స్ ని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని జ్యోతి బసు అన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్ నాయకులు స్వప్న, సునీత, రేష్మ, రమేష్, సునీల్, చంటి తదితరులు పాల్గొన్నారు.




# కురవి మండలంలో సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలి

### -ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయాలి

### -ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు వినతి పత్రం అందజేత

### - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

కురవి జూలై 31, మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలం అయ్యగా రిపల్లి గ్రామంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ కు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. మంగళవారం హైదరాబాద్ లో ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ని కలిసిన ఆయన నియోజకవర్గానికి ఒకటి చొప్పున సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వా నిర్ణయానికి అనుగుణంగా డోర్నకల్ నియోజకవర్గంలో నుంచి అన్ని పాఠశాలలను అయ్యగారి పల్లి గ్రామంలో నేషనల్ హైవే కు అతి సమీపంలో దాదాపు 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నందున, డోర్నకల్ మరిపెడ సీరోల్ చిన్న గూడూరు మండలాలకు కూడలిగా,నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి చొరవ చూపాలని వారికి వినతి పత్రం అందజేయడం జరిగినది. సరైన వర్షాలు లేక ఈ ప్రాంతంలో చెరువులు కుంటలలో నీరు రానందున వెంటనే ఎస్సారెస్పీ జలాలచే చెరువులు కుంటలు నింపడానికి సంబంధిత మంత్రితో మాట్లాడాలని విన్నవించామని తెలిపారు.సానుకూలంగా స్పందించిన రామచంద్రునాయక్ త్వరలోనే స్థల పరిశీలన చేసి ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు.



## రోడ్డుపై వరి నాట్లు వేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న తండావాసులు



నెల్లికుదురు జులై 31 మేజర్ న్యూస్(సూర్య) మండలంలో నిచత్రుతండారోడ్డు పనులు వెంటనే చేపట్టాలనిబహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే స్వతంత్ర కంటెస్టెంట్ గుగులోతుశేఖర్ అన్నారు.బుధవారం మండలంలోనిజామతండ శివారు చత్రు తండాఇటీవల కురిసినవర్షానికిద్వంసమైన రోడ్లపై వరి నాట్లు వేసి తండావాసులతోకలిసి శేఖర్ నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలోరైస్ మిల్లు నుండి చత్రు తండా వరకుసుమారు కిలోమీటర్ వరకురోడ్డు పనులకుశంకుస్థాపన జరిగినప్పటికీ ఏ టి డి ఓ అధికారులు కాంట్రాక్టర్లు రోడ్డు పనులు పూర్తి చేయలేదని హెద్దేవా చేశారు.ఈ దారి గుండా వెళ్లే గ్రామస్తులు విద్యార్థులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిఅన్నారు.నడవడానికి కూడా వీలులేకుండా బురదమయమయిన రోడ్ల పట్ల అధికారులు ఇప్పటికైనాస్పందించి చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలోగుగులోతు బిక్కు,గుగులోతు జగన్,సర్వన్, లాలు,మారి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ జి ఉపేందర్ ను సన్మానించిన చిట్యాల గ్రామ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రహీం




పెద్ద వంగర జులై 31సూర్య మేజర్ న్యూస్: బదిలీపై వచ్చిన ఎస్సై జి ఉపేందర్ ను కలిసిన చిట్యాల గ్రామ మాజీ ఎంపిటిసి మహమ్మద్ రహీం మరియు సీనియర్ నాయకులు దేశెట్టి వెంకటనారాయణ గత కొన్ని రోజులుగా బయ్యారంలో ఎస్సైగా బాధ్యతలు నిర్వహించి ఇటీవల బదిలీపై పెదవంగరకు వచ్చిన ఎస్ఐ జి ఉపేందర్ ని కలిసి పెద్ద వంగరకు మంచి సర్వీసులు అందించాలని శాలువాతో సత్కరించడం జరిగింది జరిగింది.



## బురద రోడ్ల పై నడవలేఖ పోతున్నాం అనే శీర్షికతో

### -సూర్య వార్తకు స్పందన


బురద రోడ్ల పై నడవలేక పోతున్నాం

ఖానాపూరం జులై 31 ,సూర్య మేజర్ న్యూస్: ఖానాపూరం మండలంలో అశోక్ నగర్ బురద రోడ్ల పై నడవలేఖ పోతున్నామని సూర్య దినపత్రికలో వ్రాసిన కధనానికి అశోక్ నగర్ ప్రత్యేక అధికారి బొగ శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి, వచ్చి ఇందిరా కాలనీలలో రోడ్లను చూసి పరిశీలన చేసి రెండు మూడు రోజులలో మట్టి పోపించి మరమ్మత్తులు చెప్పాడుతమాని అన్నారు అలాగే గ్రామ సింబ్బంది తో మున్సిపాలిటీ కాలువలు తీపిస్తామని అన్నారు. అలాగే గ్రామ ప్రజలు కూడా వారి వారి ఇంటి ముందు నీళ్ల ఆగకుండా చూసుకొని మాకు కూడా సహకరించగలరు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జనార్దన్, కారోబార్ వీరన్న, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



గీసుగొండ జులై 31మేజర్ న్యూస్ (సూర్య) : కర్నాటి నాగిరెడ్డి (రాం నగర్), చిన్న పెళ్లి మల్లమ్మ (ఊకల్),నమిండ్ల స్నేహాలత (మచ్చాపూర్) గ్రామాలకు చెందిన వీరు ఇటీవల మరణించారు.ఈ విషయం తెలుసుకొన్న ప్రజా సేవకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన పంపిన ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరగోని రాజ్ కుమార్, గోనె మల్లారెడ్డి,మాదాసి రాంబాబు, కొమ్ము శ్రీకాంత్ ,పత్తిపాక రవీందర్,మంద రమేష్,రాజు,రవి బధ్రన్న,సారన్న,నాగరాజు,సుభాష్ సదానందం,నర్సింగరావు,దిలీప్ రెడ్డి మల్లేశం,రాజేశ్వర్ రావు,నరేష్ తదీతరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాల ఖాళీ సీట్ల స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ



కురవి జూలై 31, మేజర్ న్యూస్ (సూర్య): సీరోల్ మండలం ఏకలవ్య గురుకుల కళాశాలలో సీబీఎస్ఈ విద్యా సంవత్సరంనకు ఇంటర్ లో మిగిలిన సీట్ల స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ సోని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ లో ఎంపీసీ 1, బైపీసీ 2, సీఈసీ 2 మొదలైన సీట్లు ఖాళీ గా ఉన్నాయని వారు తెలిపారు. ఎస్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### రైతు రుణమాఫీ సహాయ కేంద్రంలో స్వీకరించిన

# ఫిర్యాదుల త్వరితంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి జులై 31 (మేజర్ న్యూస్): రైతు రుణ మాఫీ సహాయ కేంద్రంలో స్వీకరించి దరఖాస్తులను త్వరితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ఆదేశించారు. బుదవారం ములుగు వ్యవసాయశాఖ కార్యాలయం లోని రైతు రుణ మాఫీ సహాయ కేంద్రంను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. రుణమాఫీలో పేర్లు లేని రైతుల యొక్క





సందేహాలను నివృత్తి చేశారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు క్రాప్ లోన్ తీసుకున్న రైతులకు లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి, రెన్యువల్స్ మాఫీ కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. రుణమాఫీలో పేరు ఉన్న ప్రతి రైతు బ్యాంకు వెళ్లి రెన్యువల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, ఏడి శ్రీపాల్, ఎంఏఓ సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా ఎస్సీ కాలనీలు

### అభివృద్ధి పరచకుంటే ధర్నా చేస్తాం

### ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం రవి మహారాజ్



ఆత్మకూరు జులై 31, (సూర్య న్యూస్): మండలంలోని పలు గ్రామాల్లో ఎస్సీ కాలనీలోని అంతర్గత రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిని తీవ్రంగా బురదమయంగా అయ్యాయని ఆయా గ్రామ కార్యదర్శులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం రవి మహారాజ్ అన్నారు. గుడేప్పాడ్ గ్రామంలో గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇల్లు నిర్మానించింది కానీ రోడ్డు నిర్మించడం మరిచింది దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారులకు చెప్పిన కూడా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల కాలనీలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఇప్పటికైనా వివక్ష వీడి అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు గ్రామంలో జాతీయ రహదారి సమీపంలో ఉన్న కాలనీలకు రోడ్లు వేశారు కానీ ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు మురుగుకలువలు అధ్వానంగా తయారై కాలనీవాసులు విష జ్వారాలతో ఇబ్బందులు పడుతున్నారు. మండల ప్రత్యేక అధికారి ఎస్సీ కాలనీలపై శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే దళితులు దళిత సంఘాలతో ధర్నాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు



## ఎక్కడ పనిచేసినా చెల్పూర్ రేంజ్‌తో ప్రత్యేక అనుబంధం

### ఎఫ్ఆర్ఓ నాగరాజు

### బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘన సన్మానం

గణపురం జులై 31 మేజర్ న్యూస్ సూర్య: పదవి విరమణ పొందే వరకు ఎక్కడ పని చేసినా చెల్పూర్ రేంజ్ తో ప్రత్యేక అనుబంధం ఉంటుందని ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎన్ నాగరాజు అన్నారు. బదిలీపై వెళ్తున్న ఎఫ్ ఆర్ ఓ నాగరాజు డిప్యూటీ ఎఫ్ఆర్ఓ ఎండి ఖాజా మొయినుద్దీన్ ఎఫ్ ఎస్ ఓ కే ప్రసాద్ రావు సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ కృష్ణమూర్తి ఎఫ్ బి ఓ, కే. విజయలకు వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని చెల్పూర్ రేంజ్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగర్ ఎఫ్ఆర్ఓ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఎఫ్ఆర్ఓ నాగరాజు మాట్లాడుతూ ఇక్కడ పనిచేయడం ఎంతో సంతోషంగా ఉండేదని అధికారులు అందరూ తనకు సహకరించారని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో ఎక్కడ పని చేసిన చెల్పూర్ రేంజ్ తో ప్రత్యేక అనుబంధం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం ఫారెస్ట్ సిబ్బంది బదిలీపై వెళ్తున్న అధికారులను శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ పురుషోత్తం ఎఫ్ ఎస్ ఓ ఎండి ఇంతియాజ్ హుస్సేన్ కె ప్రవీణ్ కుమార్ ఎన్ రాజు టి ఏ పూర్ణచందర్ సిబ్బంది, సామిల్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



# వంద పడకల ఆసుపత్రి పనులు త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

పరకాల, జూలై 31, మేజర్ న్యూస్: పరకాల లో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం నిర్మాణంలో ఉన్న పరకాల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అన్ని అంతస్తులను పరిశీలించి త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ప్లాన్ ను పరిశీలించి ఏ వార్డు లు ఎక్కడ ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఆసుపత్రి నిర్మాణం 35 కోట్ల రూపాయలని తెలిపారు. అధికారులు, కాంట్రాక్టర్ సమన్వయంతో పనిచేసి ఆసుపత్రి త్వరగా అందుబాటులోకి వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పరకాల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో గృహజ్యోతి ,మహాలక్ష్మి పథకాల కొరకు ఇంత క్రితమే దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తమ దరఖాస్తుల్లో ఏమైనా తప్పులుంటే సరిచేసుకోవడానికి సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తనిఖీ చేసి అక్కడున్న అధికారులతో మాట్లాడుతూ ఎవరైనా



దరఖాస్తుదారులు వస్తే వెంటనే సరి చేసి పంపించాలని అన్నారు.అక్కడున్న రిజిస్టర్ ను తనిఖీ చేసి రోజుకు ఎంతమంది దరఖాస్తుదారులు వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం దరఖాస్తులు సరి చేయాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డిఓ నారాయణ, ఆసుపత్రి సూపర్డెంట్ ,ఎంపీడీవో ఆంజనేయులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.





# తల్లిపాల విశిష్టతపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 31, మేజర్ న్యూస్: తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 2024 సంవత్సరానికి సంబంధించిన తల్లి పాల వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బిడ్డ





పుట్టిన వెంటనే ఒక గంటలోపు ముర్రు పాలు తాగించాలని, దీంతో చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం అన్ని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించి, విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారిణి జయంతి, డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జఫర్ గడ్, జులై 31 మేజర్ న్యూస్(సూర్య): పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయా లని తాసిల్దార్ హరిప్రసాద్, ఏఎస్ఐ రాజమౌళి పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమ వుతుందని, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్ అసిస్టెంట్ మారపల్లి ప్రభాకర్, ఏఎన్ఎం ను ఆశ వర్కర్లు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# పట్టుదలతో లక్ష్యాన్ని చేరాలి

## -సోషల్ మీడియా ను పరిది దాటి వాడొద్దు

## -విద్యార్థులు వ్యక్తి గత క్రమశిక్షణను అలవర్చుకోవాలి

## -పాఠశాల విద్యార్థులకు నూతన చట్టాలు మరియు సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు , బాల్య, వివాహాల పైన అవగాహన సదస్సు

## -మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్





కురవి జూలై 31, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని చేరాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. బుధవారం కురవి మండల కేంద్రము ఏకలవ్య మోడల్ స్కూల్ లో చదువుతున్న బాల బాలబాలికలకు సామజిక అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ముఖ్య అతిధిగా హాజరైనారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తి గత క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఆయన అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లపుడు అందుబాటులో ఉంటుందని అన్నారు. నూతన చట్టాలు,షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు.అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అపరచిత లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. దమహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని .ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడుఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టి -సేఫ్ యాప్ ( ట్రావెల్ సేఫ్) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని సూచించారు.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని ఆయన అన్నారు.అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలని తెలియచేశారు.షీ టీం ను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని ఫేస్ బుక్, ట్విట్టర్ ,ఇన్ స్టా గ్రాం లను ఉపయోగించు కోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని ఆయన అన్నారు మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 180మంది విద్యార్థినిలకు పలు సూచనలు చేసి,అవగాహన కల్పించారు. అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని ఆయన అన్నారు. ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుందని క తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గోప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935,7901142009 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, రూరల్ సీఐ శరవయ్య, కురవి ఎస్.ఐ గోపి, స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారులకు జాలీలు కట్టుకునే అవకాశం కల్పించాలి

## అడిషనల్ కలెక్టర్‌కు వినతి

భూపాలపల్లి టౌన్ జులై 30 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ఉన్న చెరువులు కుంటలపై 118 సొసైటీల మత్స్యకారుల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని ప్రభుత్వం ఇస్తున్న చేప పిల్లలు మత్స్యకారులు స్వంతంగా పోసుకున్న చేప పిల్లలు పోకుండా జాలి కట్టేందకు అనుమతి ఇవ్వాలని బుధవారం ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో సుమారు 70 వేల మంది జనాభా కలిగిన మత్స్య కార్మికులకు, ముదిరాజ్ కులస్థులకు చెరువులు రిజర్వాయర్లే జీవనాధారమని 4 రిజర్వాయర్లు, ఐబీ, పంచాయితీరాజ్ కుంటలు కలుపుకొని మొత్తంగా 834 చెరువుల్లో చేపలు పట్టుకొని జీవిస్తున్నామని. గత సంవత్సరం ప్రకృతి విలయ తాండవానికి అతి భారీ వర్షాలకు 124 చెరువులలో మేము పెంచుకున్న చేపలతో పాటు చాలా చెరువులు గండి పడ్డాయని దాన్ని దృష్టిలో పెట్టుకొని ఇరిగేషన్ అధికారులు ఈ సంవత్సరం చెరువులపైన జాలీలు వేయకుండా మత్స్యకారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వినతిలో పేర్కొన్నారు కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని జాలీలు కట్టుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య మత్స్య శాఖ జిల్లా చీఫ్ ప్రమోటర్ చిలుకల పాణి ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌగిలి జిల్లా ఉపాధ్యక్షులు చాడ కిష్టస్వామి సాదా మల్లయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు బడే పుష్పలత ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య బంటు రమేష్ దాసరి రాజయ్య మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్లు బండి భద్రయ్య పర్శవేణి సాంబయ్య బోయిని తిరుపతి గడ్డం దుర్గయ్య నాయకులు ధనబోయిన రాములు ధార్ల ఆనంద్ బొల్లా బాలకృష్ణ జిల్లాలోని మత్స్య శాఖ సొసైటీ చైర్మెన్ లు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు నాయకుల ముందస్తు అరెస్ట్

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

## -పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్



కురవి జూలై 31, మేజర్ న్యూస్ (సూర్య): నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని రియంబర్స్మెంట్ ఫీజులను స్కాలర్షిప్ లను విడుదల చేయాలని కోరుతూ పిడిఎస్యు పి వై ఎల్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ తో పాటు ఆ సంఘ నాయకులను మంగళవారం కురవి పోలీసులు ముందస్తుగాఅరెస్టు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ పిడిఎస్యు, పి వై ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపును చూసి రాష్ట్ర ప్రభుత్వానికి వణుకు పుట్టిందని ఆయన అన్నారు.ప్రభుత్వం పిరికితనం తో ముందస్తుగా పిడిఎస్యు నాయకులను అర్ధరాత్రి పూట అక్రమంగా అరెస్టులు చేయించిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి భయం లేకుంటే అసెంబ్లీ ముట్టడిస్తున్న పిడిఎస్యు విద్యార్థి నాయకులను ఎందుకు అక్రమంగా ముందస్తు అరెస్టు చేశారో చెప్పాలని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగ సమస్యలపై గళం విప్పినందుకు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. 2,91,695 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించింది కేవలం 21 వేల 295 కోట్లు మాత్రమే. రాష్ట్ర బడ్జెట్లో ఇది కేవలం 7.36%. అసెంబ్లీలో బడ్జెట్ ను ప్రవేశ పెడుతున్న సందర్భంగా జాబ్ క్యాలెండర్ ను త్వరలో ప్రకటిస్తామని దాటవేత ధోరణి ప్రభుత్వం అవలంబించడం సరికాదని ఆయన అన్నారు. నిరుద్యోగులను మోసం చేయడమేనంటూ రాష్ట్ర ప్రభుత్వంపై నిరుద్యోగులు పెట్టుకున్న ఆశలపై మన్ను కొట్టిందని ఆయన అన్నారు.రాష్ట్ర అసెంబ్లీలో ఉద్యోగాల ఖాళీలపై ప్రకటన చేసి అసెంబ్లీ తీర్మానం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అంటువ్యాధులు విష జ్వరాలు ప్రబలి ప్రజలు విలవిలలాడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విష జ్వరాలు ప్రబలి ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని ఆయన అన్నారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడిచిపోయిన వారి విధానాలు సమస్యలు పరిష్కరించే విధంగా లేవని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలు బడ్జెట్ కేటాయింపుల ద్వారా తేటతెల్లమయ్యాయని ఆయన అన్నారు.విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ సర్కార్ విధానాలకు వ్యతిరేకంగా, సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించి విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.



# మృతుని కుటుంబానికి పరామర్శ

## నిత్యావసర సరుకులు అందచేత

కన్నాయిగూడెం, జులై 31(మేజర్ న్యూస్ సూర్య ): మండలంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన జాడి మల్లయ్య తండ్రి జాడి దుర్గయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం నాడు జాడి మల్లయ్య బాల్య మిత్రుల బృందం10వ తరగతి క్లాస్ మేట్స్ బృందం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 25కేజీల బియ్యం తో పాటుగా నిత్యావసర సరుకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం రాజు (ఆంధ్రజ్యోతి రిపోర్టర్) , కుమ్మరి నర్సింగరావు , గాంధేర్ల సమ్మయ్య , జాడి సత్యం, జాడి జనార్ధన్, కుమ్మరి నాగయ్య తదితరులు పాల్గొన్నారు

# మరియపురం గ్రామ అభివృద్ధి భేష్





### గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై పరిశీలన
### మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి కృషి అభినందనీయం
### మరియపురం గ్రామాన్ని సందర్శించిన కేంద్ర అధికారుల బృందం

గీసుగొండజులై 31 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మరియపురం గ్రామంలో కేంద్ర సచివాలయ (గ్రూప్ బి)ఉద్యోగులు శిక్షణలో భాగంగా మరియపురం గ్రామాన్ని సందర్శించినట్లు గ్రామ మాజీ సర్పంచ్ అల్లం బాలి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర ఉద్యోగుల బృందం గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారని, గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ సిస్టమ్ చూసి అభినందించారని తెలిపారు.ఈ సందర్భంగా మరియపురం గ్రామం సాధించిన కేంద్ర,రాష్ట్ర,జిల్లా స్థాయి అవార్డులను వారు పరిశీలించి ,ప్రశంసించారని పేర్కొన్నారు.మరియపురం గ్రామం జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామంగా ఎంపిక కావడానికి ఎలాంటి ప్రణాళికలు చేశారు?అవార్డు రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారని అన్నారు.గ్రామంలో ఇంకా చేయవలసినవి,మిగిలి పోయిన పనులు ఏమైనా ఉన్నాయా అని అడిగినట్లు ఆయన తెలిపారు.అన్ని హంగులతో కూడిన గ్రామపంచాయతీ భవనము, లైబ్రరీ,కమ్యూనిటీ హాల్,దేవాలయ రినోవేషన్,డ్వాక్రా మహిళలకు కుటీర పరిశ్రమ నిర్మించాల్సి ఉందని ,గ్రామప్రజలు,అధికారుల సహకారంతో మరియపురం ఆదర్శగ్రామంగా పేరు సాధించిందని అధికారులకు వివరించినట్లు ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో కేంద్ర అధికారులు ఎండి అష్రఫ్,అంకిత్ సింగ్,రోనాక్ త్యాగి,ప్రత్యూష్ తివారి,అమన్ జాంగ్రా,పంచాయితీ కార్యదర్శులు స్వప్న,సరిత, ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటా ఎన్నోవేటర్ పోస్టర్ల ఆవిష్కరణ

### చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి

చెన్నారావుపేట జూలై 31 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటా ఎన్నోవేటర్ పోస్టర్లను చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి, టిఎస్ఐసి జిల్లా కోఆర్డినేటర్ సందీప్ లు ఆవిష్కరించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఆవిష్కరణల మీద ఆసక్తి ఉన్నవారు మూడు నిమిషాల వ్యవధిలో వీడియో తీసి 9100678543 నెంబర్ కు వాట్సాప్ చేయాలన్నారు. ఈ కార్యక్రమం పై గ్రామాలలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎంపిక అయిన ఆవిష్కరణలు ఆగస్టు 15వ తేదీన కలెక్టర్ ఆఫీసులో ప్రదర్శనకు అవకాశం ఇస్తారని ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువకులు, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అంబటి శ్రీధర్ రాజు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వికాస్ గౌడ్, శ్యామ్, మమత, ప్రమీల, ఉష, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గడ్డి మందు పిచికారి



చెన్నారావుపేట జూలై 31 (సూర్య మేజర్ న్యూస్): ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట గ్రామంలోని నంబర్ వన్ కాలనిలో వీధుల వెంట యూత్ సభ్యులు తమ సొంత డబ్బులతో గడ్డి మందు పిచికారి చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మాట్లాడుతూ గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు గ్రామంలో గడ్డి, చెత్త బాగా పెరిగి వీధులన్ని అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. దీని వల్ల దోమలు బాగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామంలో రోగాలు ప్రబలకుండా ఉండాలనే సదుద్దేశంతో తమ సొంత డబ్బులతో వీధుల వెంట గడ్డి మందు పిచికారి చేసినట్లు తెలిపారు. ఆర్థికంగా గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, అధికారులు, మండల నాయకులు అండగా నిలబడితే మేము ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు మదాసి ప్రవీణ్, కార్యదర్శి బొమ్మకంటి సాగర్, గ్రామ పెద్దలు దేవదాస్, రమేష్ , సమ్మయ్య, మాజీ అధ్యక్షుడు జంగిలి కిరణ్, బారపాక నవీన్, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



కన్నాయిగూడెం, జులై 31(మేజర్ న్యూస్ సూర్య ): రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి సీతక్క ఆదేశాల మేరకు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంగా మరణించిన జాడి దుర్గయ్య (వయస్సు 65) పెద్దకర్మ సందర్భంగా మృతుని కుటుంబాన్ని పరామర్శించి మండల కాంగ్రెస్ నాయకులు 25 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జాడి రాంబాబు, జిల్లా సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ సునార్కని సాంబశివ, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కుమ్మరి పెద్దొల సమ్మయ్య, బోసోల అంకులు, ముదురుకోళ్ల బిక్షపతి,కుమ్మరి లింగయ్య, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు సునార్కని మోహన్,గాంధర్ల సమ్మయ్య, జాడి మల్లయ్య, బీరెల్లి సంతోష్ కుమార్,దుర్గం చంద్రమోహన్,జాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరగాళ్ల వలలో చిక్కొద్దు: ఎస్ఐ మురళీధర్ రాజ్

కేసముద్రం, జూలై 31, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలు సైబర్ నేరగాళ్ల మాయ మాటలు విని వారి వలలో చిక్కొద్దు అని ఎస్ఐ మురళీధర్ రాజ్ అన్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య పర్యవేక్షణలో, కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ లో బుధవారం కేసముద్రం ఎస్.ఐ మురళీధర్ రాజ్ పోలీసు సిబ్బందితో కలిసి విద్యార్థులకు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షీ టీమ్స్, గుడంబా,గంజాయి నివారణ, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని,సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయిన ట్టైతే1930 నంబర్ కి పిర్యాదు చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నిగ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంజరుగుతుందని, దీని వల్ల గ్రామంలోఏ సంఘటన జరిగినా వెంటనే తెలుస్తుందని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలని , తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయ సహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయ వద్దని,లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు.మంత్ర, తంత్రాలు లేవని ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలని లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## ఎంపిడిఓ ఆదేశాల మేరకు మల్లారం గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ



మల్హార్ జూలై 31 మేజర్ న్యూస్ సూర్య : మల్హార్ మండల్ మల్లారం గ్రామము లో ఎంపిడిఓ శ్యాంసుందర్ ఆదేశాల మేరకు బుధవారం రోజున మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోనీ 1వ 2వ వార్డులలో గ్రామపంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య నిర్వహణ చేసి, బ్లీచింగ్ పౌడర్ వెదజల్లుతూ, దోమల మందు పిచికారి చేయడం జరిగింది. ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నీటిని వేడి చేసి తాగాలని ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్బంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెలకల రాజు యాదవ్, కారోబార్ శ్రీకాంత్ గ్రామ పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.



## గణాంక దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ టౌన్, జూలై 31, మేజర్ న్యూస్: సామాజిక ఆర్థిక ప్రణాళిక విధాన రూప కల్పనలో గణాంకాలు పాత్ర ముఖ్యమైందని జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గణాంక దర్శిని పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజు వారి జీవితంలో గణాంకాల వాడకం విధానాలను రూపొందించడంలో గణాంకాలు దోహద పడతాయన్నారు. జిల్లా గణాంక దర్శినిలో జనాభా వాతావరణం ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య రవాణా, నీటి వనరులు, పంటలు కమ్యూనికేషన్ బ్యాంకింగ్ ఫైనాన్స్, లోకల్ బాడీ ఇండస్ట్రీస్, సోషల్ సెక్యూరిటీకి సంబంధించిన అంశాలు వివరంగా ఉన్నాయన్నారు. గణాంక దర్శినిలో అన్ని శాఖల జిల్లా గణాంక వివరాలు పొందుపరచడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ముఖ్య ప్రణాళిక అధికారి గోవిందా రాజన్, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఈఓ వాసంతి, ఆర్డీఓ కృష్ణవేణి, గణాంక అధికారి ఉషారాణి, ఉప గణాంక అధికారి ప్రభాకర్ తదితరులున్నారు.



## అసెంబ్లీలో సభా నాయకులు మాట్లాడేటప్పుడు ప్రతిపక్ష నేతలు కనీస గౌరవం ఇవ్వాలి

**సభ ఆర్డర్ లో ఉండాలి,**

**సభా సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించాలి**

**శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీదుద్దిల్ల శ్రీధర్ బాబు**

మల్హార్, జులై 31మేజర్ న్యూస్ సూర్య: అసెంబ్లీలో సభా నాయకులు మాట్లాడేటప్పుడు ప్రతిపక్షాలు కనీస గౌరవం ఇవ్వాలని శాసనసభ వ్యవహారాలు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సభా సాంప్రదాయాలను ప్రతిపక్షాలు గౌరవించడం లేదని మండిపడ్డారు తాము పది సంవత్సరాలపాటు ప్రతిపక్షంలో ఉండి సభా సాంప్రదాయాలను గౌరవించామని గుర్తు చేశారు. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా తమకు పూర్తిస్థాయిలో ఉన్న విశేషాధికారాన్ని శంకిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. తాను అప్పీల్ చేస్తూ ముఖ్యమంత్రి మాట్లాడేటప్పుడు హౌస్ ఆర్డర్ లో ఉండాల్సిందేనని తెగేసి చెప్పారు.

# విద్యార్థులకు ఏ ఇబ్బంది రావద్దు

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఏ సమస్య ఉన్నా**

**తమ దృష్టికి తీసుకురావాలి**

ములుగు, సూర్యప్రతినిధి జూలై 31 (మేజర్ న్యూస్): బాల సదనంలో విద్యార్థులు ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ఆదేశించారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని బాలసదరం ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినాతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలసదనంలోని వసతులు, సౌకర్యాలను, పడుకునే గది తదితర గదులను, రికార్డులను పరిశీలించారు. బాలసదనములో ఉన్నటు






వంటి పిల్లల వివరములు వారు చదువుతున్న తరగతి, స్కూల్ వివరాలు, ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, బాల సదరం నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి సదరంలో అందుతున్న సేవాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాల సదానంలో విద్యార్థులకు ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు చక్కగా చదువుకునేలా వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుమతి, డిపిసీయూ బాలల పరిరక్షణ అధికారి కృష్ణవేణి, బాలసదనం చైల్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య, కౌన్సిలర్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# బోధకాలు నివారణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి



**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి, జూలై31,మేజర్ న్యూస్ (సూర్య): బోధకాలు నివారణకై వైద్యులు, సిబ్బంది ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం ఐ.డి.ఓ.సి లోని కాన్ఫరెన్స్ హాలులో వైద్య శాఖ ఆధ్వర్యంలో బోధకాలు నివారణకు యాక్షన్ ప్లాన్ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 10 నుండి 25 వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న ఎండీఎ (మాస్ డ్రగ్ అడ్మిస్ట్రేషన్) బోధకాలు వ్యాధి నివారణకు రెండేళ్ల వయసు దాటిన వారంతా డి.ఈ.సీ, ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా ప్రజలకు అవగాహనా కల్పించాలని అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఆశా, ఏ.ఎన్. ఎం., అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ , స్వయం సహాయక బృందాల సభ్యులు బృందంగా ఏర్పడి,పలు సేవా సంఘాల సభ్యులను కలుపుకొని ఇట్టి కార్యక్రమముపై ప్రజలకు అవగాహన పరచాలని, పట్టణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది,మునిసిపల్ సిబ్బంది తో పాటు ప్రజాప్రతినిధులు సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ముఖ్యంగా జిల్లాలోని పాఠశాలల్లో, హాస్టళ్లలోని విద్యార్థులకు ప్రత్యేక దృష్టితో మాత్రల పంపిణీని జరిగేలా అధికారులు చూడాలన్నారు. ఇందులో భాగంగా 10 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు బూత్ లెవల్ లో మాత్రలు పంపిణీ



ఉంటుందని, 13 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు ఇంటింటి కార్యక్రమంలో మాత్రలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని, మిగిలిన వారికి 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు మాత్రలు మింగించబడునని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్ పి సీఈఓ నర్మద, జిల్లా వైద్యశాఖ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి, డి.డబ్ల్యూ.ఓ వరలక్ష్మి, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు,డి.ఐ.ఈ.సి అధికారి డాక్టర్ వెంకట్రాములు, ప్రోగ్రామ్ అధికారులు వివిధ మండలాల వైద్యాధికారులు, బిసి, ఎస్.సి, ట్రైబల్, మైనారిటీ హాస్టల్ అధికారులు, డి.ఈ.ఓ రామారావు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు రండి

### ఆపద సమయంలో డయల్ 100 కు కాల్ చేయండి

### ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

### గణపురం ఎస్ఐ ఆర్. అశోక్

### మోడల్ పాఠశాల విద్యార్థులకు అవగాహన



గణపురం జులై 31 మేజర్ న్యూస్ సూర్య: మండల ప్రజలు తమ సమస్యలపై నిర్భయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదులు చేయొచ్చని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ కళాశాల పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పరిసరాల్లో ఎవరైనా అనుమానితులు సంచరించినా, ఏదైనా సంఘటన జరిగినా, ముఖ్యంగా రాత్రి సమయంలో ఎవరైనా సంచరిస్తున్నట్లు అనిపించినా వెంటనే ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ప్రజలందరూ ప్రస్తుతం పోలీస్ శాఖ నిర్వహి స్తున్న కార్యక్రమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మీ మొబైల్ ఫోన్ లను ఎక్కడైనా పోగొట్టుకున్నట్లయితే,వెంటనే మీరు మీ మొబైల్ ఐ ఎం ఈ ఐతో పాటు పిర్యాదు చేసినట్లయితే సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా మీ మొబైల్ ను బ్లాక్ చేసి, పోయిన మొబైల్ లొకేషన్ కనుగొనటం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ప్రస్తుతం విస్తరిస్తున్న గంజాయి మాఫియాను అరికట్టే దిశగా, పోలీస్ శాఖ ముందుకు వెళుతుందని ఎవరైనా గంజాయి త్రాగినా, సరఫరా చేసినట్లు తెలిసినా వెంటనే సమాచారం అందించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గంజాయి సేవించేవారు విక్రయించేవారు తమ పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలందరూ ప్రస్తుతం జరుగుతున్న ఆన్-లైన్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలని అత్యవసర పరిస్థితులలో 100 కి లేదా గణపురం ఎస్ఐ 8712658122, స్టేషన్ 8712758143 నెంబర్ కి ఫోన్ చేసి సమస్యలను తెలపాలన్నారు. నిరంతరం పనిచేసే పోలీస్ శాఖకు ప్రజల సహకరించాలని ఎస్ఐ అశోక్ ఈ సందర్భంగా అన్నారు. పైన పేర్కొన్న చట్టాలపై మోడల్ కళాశాల, పాఠశాల విద్యార్థులకు వివరించారు.

## భారాస నేతకు మాతృ వియోగం



డోర్నకల్ జూలై 31: మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ గారి తల్లి గారు తుది శ్వాస విడిచినారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యా నాయక్ ఆమె భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు వారి వెంట కొత్త వీరన్న,పోటు జనార్దన్,అడ్వకేట్ రమేష్ ఇంజంకృష్ణయ్య,శరత్,రమేష్, గౌస్,రహీం తదితరులు పాల్గొన్నారు.

## జల్లి నల్లాల బావిలో చెత్తాచెదారాన్ని తొలగించిన యూత్ సభ్యులు

చెన్నారావుపేట జూలై 31 (సూర్య మేజర్ న్యూస్): నల్లాల బావిలో ఉన్న చెత్తాచెదారాన్ని జల్లి గ్రామానికి చెందిన యూత్ సభ్యులు వంగపండ్ల చిన్నరాజు, ఆకుల మహేష్, నాయిని విక్కి, బాస రోహిత్ లు తొలగించారు. బుధవారం జల్లి గ్రామంలోని వాటర్ ప్లాంట్ పక్కన ఉన్న గ్రామపంచాయతీ నల్లాల బావిలో ఉన్న నాచు, తాటి ముంజలు, చెత్తా చెదారాన్ని బకెట్ సహాయంతో మొత్తం తొలగించారు.గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ కు నల్లాల బావిలో చెత్తాచెదారం ఉండడం మూలంగా త్రాగునీరు కలుషితమవుతుందని పలుమార్లు చెప్పిన పట్టించుకోలేదని దీంతో తామే స్వయంగా నల్లాల బావిలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేసినట్లు వారు తెలిపారు.

## అరెస్ట్ చేసిన హమాలీ యూనియన్ నాయకులను విడుదల చేయాలి : చొప్పరి శేఖర్

కేసముద్రం,జూలై 31, మేజర్ న్యూస్ (సూర్య): సివిల్ సప్లై కార్మికుల సమస్యలపై హైదరాబాద్ లో ఏఐటీయూసీ ఆద్వర్యంలో జరిగే ధర్నాకు వెళ్తుతున్న ఏఐటీయూసీ హమాలీ యూనియన్ నాయకులను ముందస్తు అక్రమ అరెస్ట్ చేయడం శోచనీయమని,ఈ అక్రమ అరెస్ట్ లను ఖండిస్తూ ఆరెస్ట్ చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ మండల అధ్యక్షులు చొప్పరి శేఖర్ డిమాండ్ చేశారు.బుధవారం చొప్పరి శేఖర్ పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ శ్రమను నమ్ముకొని నిరంతరం సివిల్ సప్లై రంగంలో పనిచేస్తున్నప్పటికి కార్మికుల జీవితంలో వెలుగులేదని, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉన్న హమాలీల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ లో జరిగే ధర్నాకు వెళ్తున్న హమాలీ యూనియన్ నాయకులు వడ్డబోయిన లక్ష్మీ నరసయ్య, రాజబైన శ్రీను, బానోతు రాజు, బిచ్చు, శీను, గణేష, బిక్షపతి, బద్రు, అజ్మీర నరేష్ తదితరులను ముందస్తు అరెస్ట్ చేయడం కార్మికుల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరిని అవలంభిస్తోందని దుయ్యబట్టారు. వెంటనే పాలక ప్రభుత్వాలు అరెస్ట్ చేసిన హమాలీ యూనియన్ నాయకులను విడుదల చేయాలని,లేని పక్షంలో కార్మిక లోకం చూస్తూ ఊరుకోదని ఆయన పేర్కొన్నారు.



## మంత్రి సీతక్కపై అహంకారంగ మాట్లాడిన కౌశిక్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

### అహంకారంతో అడ్డగోలుగా మాట్లాడవద్దు

### మాజీ సర్పంచ్ ఇరుప సునీల్ దొర

తాడ్వాయి జూలై 31మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క పై అసెంబ్లీలో అనుచిత వాక్యాలు చేసిన పాడి కౌశిక్ రెడ్డి బహిరం గంగా క్షమాపణ చెప్పాలని తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాడి కౌశిక్ నీకున్న అజ్ఞాన బుద్ధితో అసెంబ్లీలో ఒక మహిళా మంత్రి ప్రజాసేవకురాలు తెలంగాణకే కాదు భారతదేశంలో కూడా ఆదర్శ మహిళా మంత్రి సీతక్కపై జ్ఞానం లేకుండా మాట్లాడిన దానికి ప్రతిఫలంగా నీ నియోజకవర్గ మహిళా ప్రజలు నీకు బుద్ధి చెబుతారు.సీతక్క అంటే ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తుంది. ప్రాణాలకు తెగించి సాహసం చేస్తూ ప్రజలకు ధైర్యం చెప్పి తన వంతు సాయం చేస్తుంది.రాజకీయాలకతీతంగా పనిచేస్తూ ప్రజల శ్రేయస్సు కోరుకునే వ్యక్తిపై ఇలాంటి మాటలు మాట్లాడడం అది నీ నైజం కావచ్చు.కానీ సీతక్క ప్రజల శ్రేయస్ కోసం మాట్లాడుతారు.కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్టు నీకు ఎమ్మెల్యే పదవి వస్తే ఏం మాట్లాడాలో తెలియక ఈ విధంగా అసభ్యంగా ఆఫ్ నాలెడ్జ్ తో మాట్లాడడం సరైన పద్ధతి కాదు వెంటనే ప్రెస్ మీట్ పెట్టి సీతక్క గారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనియెడల తెలంగాణలోని ఆదివాసి సమాజం ఏకమై తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని తర్వాత పరిణామాలను ఎదుర్కొంటావు ఖబర్దార్ కౌశిక్ రెడ్డి! ఖబర్దార్.. అంటూ డిమాండ్ చేశారు.



# విద్యుత్‌తో రైతులు అప్రమత్తంగా ఉండాలి




### విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట

### మహబూబాబాద్ డి. ఇ.విజయ్

కురవి జూలై 31 మేజర్ న్యూస్ (సూర్య): వర్షాకాలంలో రైతులు విద్యుత్ తో రైతులు అప్రమత్తంగా ఉండాలని డి ఇ విజయ్ అన్నారు.బుధవారం కురవి మండలం పెద్ద తండా గ్రామం లో ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ మహబూబాబాద్ సర్కిల్ డివిజన్ కురవి సెక్షన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ రైతులు మోటార్ల కి కెపాసిటర్లను ఏర్పాటు చేయడం వలన కరెంట్ వోల్టేజ్ లో హెచ్చుతగ్గులను నివారించవచ్చునని తెలిపారు. తద్వారా లో వోల్టేజ్ తో మోటార్లు కాలకుండా, సమస్యలను నివారించవచ్చని ఆయన అన్నారు. ఏ దైనా విద్యుత్ సరఫరా లో ఏదైనా లోపం జరిగితే సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. రైతులు స్వంతంగా మరమత్తులు చేయరాదని, అలాంటి ప్రయత్నం చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇటీవల జరుగుతున్న విద్యుత్ ప్రమాదాలపై పలు సూచనలు చేసి జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏఈ శారద ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం షాపులు తొలగించాలి

స్టేషన్ ఘనపూర్, జులై31,మేజర్ న్యూస్(సూర్య): పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దళితులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో రెండు గ్లాసుల పద్ధతి,అంటరాని తనం,దేవాలయ ప్రవేశ నిషేధం, మొదలైన సామాజిక దురాచారాలు ఎక్కడ జరిగిన వెంటనే తనకు సమాచారం అందించాలని తహసిల్దార్ దళితులకు తెలిపారు.బాల కార్మిక వ్యవస్థ,బాల్య వివాహాలు ,ఎస్సీఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు.అదేవిధంగా ప్రతి నెల చివరి రోజులో దళిత వాడలలో అవగాహన సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.తమ కాలనీకి వచ్చే దారిలో రోడ్డు వద్ద గల మద్యం షాపులలో మద్యం తాగిన వారు బహిరంగ మూత్ర విసర్జన చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించడం వల్ల మహిళలకు విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మద్యం షాపులను తొలగించాలని కాలనీ వాసులు ఈ సందర్భంగా అధికారులను కోరారు.అదేవిధంగా కుక్కల బెడద లేకుండా చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐ ముస్క రాజు,మెడికల్ ఆఫీసర్ డా.జనార్ధన్,ఆర్ఐ రవీందర్,ఈవో సత్యనారాయణ,ఏఎన్ఎం ప్రేమలత,




అంగన్వాడీ టీచర్లు సీహెచ్.స్వరూప,ఆర్. మాధవి,ఏఎన్ఎం ప్రేమలత,ఆశా కార్యకర్తలు తాటికొండ మెరిల్లా,దయామని, శారదా,యాదలక్ష్మి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇండ్లు కూలిన కుటుంబాలకు ప్రభుత్వము వెంటనే ఆదుకోవాలి

పర్వతగిరి ( జూలై 31) సూర్యా న్యూస్ : పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన బైరి చిన్న కొమురయ్య ఇల్లు వర్షాలకు కూలిపోవడంతో బైరి చిన్న కొమురయ్య కుటుంబాన్ని రివ ల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ బుధవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా గత 15 రోజుల నుండి వర్షాలు కురవడంతో అనేక గ్రామాల్లో ఇల్లు కూలిపోయిన కుటుం బాలకు ప్రభుత్వము తక్షణమే గుర్తించి ఇల్లు కూలిపోయిన కుటుంబానికి. 10000./ పదివేయ్యి ల రూపాయల ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణీ చేసి వారిని ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాలకు గ్రామాలలో ఇల్లు కూలిపోయిన కుటుంబాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి యుద్ధ ప్రతిపాదికంగా నివేదికలు పంపించవలసిన బాధ్యత జిల్లా ప్రభుత్వ అధికారుల పై ఉందని ఆయన గుర్తు చేశారు ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ గారికి వర్షాలకు ఇండ్లు కూలిపోయిన బాధితులతో త్వరలో కలెక్టర్ గారిని కలుస్తామని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో బాధ్యుడు బైరి చిన్న కొమురయ్య వడ్లకొండ



గ్రామస్తులు పాయిలి సత్తయ్య మందాపురం మల్లయ్య రంగు సమ్మయ్య ఊరుగొండ మల్లేష్ వల్లందాసు యాకయ్య చిన్న ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బిసి-డి నుండి బిసి-ఏలోకి మార్చాలి

### ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు హంస విజయరామరాజు



చెన్నారావుపేట జూలై 31 (సూర్య మేజర్ న్యూస్): ముదిరాజులను బిసి-డి నుండి బిసి-ఏ లోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ చెన్నారావుపేట మండల అధ్యక్షులు హంస విజయరామరాజు అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ ఆదేశాల మేరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు హంస విజయరామరాజు ఆధ్వర్యంలో తహసిల్దార్ ఫణి కుమార్ కు బుధవారం వినతిపత్రంను అందజేశారు. అలాగే ముదిరాజు కులస్తుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, మత్స్య సహకార సంఘం ఛీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, చింతకాయల నరేందర్, హంస నరేశ్, ముత్యం రాజు, లక్క కుమారస్వామి, హంస సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు ఎస్సీ కార్పొరేషన్ నిధులు పెంచండి



జఫర్ గడ్, జులై 31 మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లాకు ఎస్సీ కార్పొరేషన్ నిధులు అత్యధికంగా ఇవ్వాలని తెలంగాణా రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతాం ను జనగామ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ శరత్ బాబు కోరారు. బుధవారం హైదరాబాదులోని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయంలో చైర్మన్ ప్రీతం ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అధిక నిధులను ఇచ్చి ఎస్సీ కుటుంబాలను ఆదుకోవాలని0 కోరినట్లు చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు

# మండలంలో వికృతంగా వీధి కుక్కలు



వెంకటాపురం నూగూరు జులై 31 సూర్య మేజర్ న్యూస్: బ్యాక్టీరియల్ ఎలర్జీ బారినపడిన వీధి శునకాలతో ప్రజలు ఆడలెత్తిపోతున్నారు. తీవ్ర చర్మవ్యాధి సోకి వీధి కుక్కలు మృత్యువాత పడుతున్నాయి. శరీరంపై జుట్టు రాలి, ఒంటినిండా పుండ్లు, వాటి నుంచి రక్తం కారుతూ వికృతంగా కనిపిస్తున్నాయి. వీధుల్లో శనకాలు కనబడితే స్థానికులు భయాందోళనలతో పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి శునకాల నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానికులు కోరుకుంటున్నారు.